

# కరెంట్ అఫైర్స్ రౌండప్



## అక్టోబర్ 11



☆ రాష్ట్రానికి కేంద్ర పరిశీలన బృందాలను పంపుతామని ప్రధాని మన్మోహన్ సింగ్ తెలిపారు. వరద సంక్షోభాన్ని సమీక్షించి నిధులు విడుదల చేసేందుకు ఈ బృందాల ను పంపుతున్నట్లు ప్రకటించారు. ముఖ్య మంత్రి రోశయ్యతో కలిసి రెండవ రోజూ ఏరియల్ సర్వే చేశారు. తరువాత పై నిర్ణయాన్ని తెలిపారు.

☆ కర్ణాటకలో సంభవించిన వరద నష్టాన్ని ప్రధాని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యెడ్యూరప్పతో కలిసి ఏరియల్ సర్వే చేశారు. తక్షణ సాయం కోసం రూ.వెయ్యి కోట్ల సహాయాన్ని ప్రకటించారు.

☆ హైకోర్టుకు న్యాయమూర్తులుగా గోవిందరాజులు, సి.వి.నారాయణరావులను రాష్ట్రపతి నియమించారు.

☆ 'ఇండియా-పార్టీషన్ ఇండిపెండెన్స్' పుస్తకం తెలుగు వెర్షన్‌ను కేంద్ర మంత్రి జశ్వంత్‌సింగ్, ఎం జె అక్బర్, నరేంద్ర లూథర్‌లు విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని రూపా అండ్ కో ప్రచురించింది.



☆ విశ్వవిఖ్యాత వేణుగాన విద్వాంసుడు హరిప్రసాద్ చౌరాసియా ప్రతిష్ఠాత్మకమైన 'అక్షయ్ సమ్మాన్ -2009' అవార్డుకు ఎంపికయ్యారు.

## అక్టోబర్ 12

☆ లష్కరే తోయిబా కార్యకలాపాల అధి నేత జకిఉర్ రెహ్మాన్ లఖ్వీని ముంబయి దాడుల (26/11) కేసులో దోషిగా పాకిస్థాన్ తీవ్రవాద నిరోధక కోర్టు గుర్తించింది. మరో ఆరుగురు నిందుతులను కూడా దోషులుగా పేర్కొంది.



☆ బైరామల్‌గూడలో కొత్తగా నెలకొల్పిన అవేర్ గ్లోబల్ నూవ ర్ స్పెషాలిటీ ఆనువత్రిని ముఖ్యమంత్రి రోశయ్య ప్రారం భించారు.

☆ కెనడా సర్కస్ కోటీశ్వరుడు గయ్ లాలిబెర్టె అంతరిక్ష పర్యటన పూర్తిచేసుకొని (2 వారాలు) రష్యాలోని కజకస్థాన్‌లో సురక్షితంగా దిగారు.

☆ వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పసిగట్టి ప్రజలను అప్రమత్తం చేసేందుకు రాష్ట్రంలో మరో రెండు డాప్లర్ రాడార్లు ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్, అనంతపురంలలో త్వరలో వీటిని నెలకొల్పేందుకు కేంద్రం నిర్ణయించింది.

☆ దేశ జలాంతర్భాగ ఆయుధ సంపత్తికి మరో కొత్త శస్త్రం చేరబోతోంది. జలాంతర్గామి ద్వారా దాడిచేసే బ్రహ్మోస్ క్షిపణిని డిసెంబర్‌లో ప్రయోగాత్మకంగా పరీక్షించనున్నారు.

## అక్టోబర్ 13

☆ అణ్వాస్త్రాన్ని మోసుకుపోగల పృధ్వి- 2 క్షిపణిని భారత్ వెంటవెంటనే ప్రయోగించింది. ఒరిస్సాలోని చాందీపూర్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ వద్ద ఈ ప్రయోగం నిర్వహించారు. పూర్తి దేశీయ పరిజ్ఞానంతో ఈ క్షిపణిని రూపొందించారు.

☆ మహారాష్ట్ర, హర్యానా, అరుణాచల్‌ప్రదేశ్‌లలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.





☆ ఆర్థికశాస్త్రంలో అమెరికాకు చెందిన ఇలినార్ ఆస్ట్రం, అలివర్ విలియంసన్‌లకు నోబెల్ బహుమతి లభించింది. ఆస్ట్రం ఆర్థికశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు.

☆ వ్యవసాయరంగంలో విశేష పరిశోధనలు చేసిన వారికి ఇచ్చే ప్రతిష్ఠాత్మక ఎం.ఎస్.స్వామినాథన్ అవార్డు తమిళనాడుకు చెందిన సుబ్రహ్మణ్యం నాగరాజన్‌కు లభించింది. ఇతను గోధుమ రోగనిర్ధారక నిపుణుడిగా పేరు పొందారు.



☆ ఢిల్లీలో సమాచార హక్కు చట్టం నాలుగో వార్షిక సదస్సును రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

☆ భారత భాషా పత్రికల సంఘం అధ్యక్షునిగా ఉత్తమ్‌చంద్ శర్మ ఎన్నికయ్యారు.

☆ కృష్ణా, గోదావరి బేసిన్‌లోని గ్యాస్ వెలికితీత పనుల్ని బిడ్డింగ్ ద్వారా 4 బ్లాకులను మనరాష్ట్రం దక్కించుకుంది.



☆ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చైర్మన్ డాక్టర్ జి.మాధవన్ నాయర్ అంతర్జాతీయ ఖగోళశాస్త్ర అకాడమీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించారు. ఐఏఏ అధ్యక్షునిగా ఎన్నికైన తొలి భారతీయునిగా నాయర్ చరిత్ర సృష్టించారు.

☆ ఐఏఎస్ అధికారుల విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది.

☆ నేపాల్ ఉపప్రధానిగా మాజీ ప్రధాని గిరిజాప్రసాద్ కోయిరాల కూతురు సుజాతా కోయిరాలా నియమితులయ్యారు.

☆ 12వ ఆర్థిక కమిషన్ సిఫార్సుల మేరకు స్థానిక సంస్థలకు రూ.158.70 కోట్లు విడుదల చేస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది

☆ భారత టెన్నిస్ యువ కెరటం యూకీ బాంబ్రీ కెరీర్‌లో తొలిసారిగా టాప్-350 ర్యాకింగ్స్‌లో చోటు సంపాదించాడు. ఏటీపీ తాజా ర్యాంకింగ్స్‌లో యూకీ 346వ స్థానంలో నిలిచాడు.

☆ ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఎం.వెంకటరెడ్డి ఎంపికయ్యారు.

☆ జీవితబీమా రంగంలోకి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు తొలిసారిగా ప్రవేశించింది. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ ఎస్‌బిఐ లైఫ్‌తో కలిసి 8 జిల్లాల పరిధిలోని 530 ఏపీజివిబి శాఖల



## అక్టోబర్ 14

☆నలుగురు స్వచ్ఛంద సేవకులకు 2009 రైట్ లైవ్‌లీ హుడ్ అవార్డు ప్రకటించారు. వారు

ఎ. అలిన్‌వేర్ : దేశప్రజల్లో శాంతి భావనలను వ్యాప్తిచేయడం లక్ష్యం గా పనిచేస్తున్నారు. అణు నిరాయుధీకరణ అంశాన్ని పాఠశాల విద్యలో చేర్చారు.

బి. రెనె గోంగో : ఆఫ్రికాలోని కాంగోకు చెందినవారు. కాంగోనది పరిసరాల్లో విచక్షణారహితంగా గనుల తవ్వకాలు, అడవుల నరికివేత కు వ్యతిరేకంగా 1994 నుంచి పోరాడుతున్నారు.

సి. డేవిడ్ సుసుకీ : కెనడాకు చెందిన ఈయన సైన్స్ వినియోగంలో సామాజిక బాధ్యతపై ప్రచారోద్యమాన్ని చేపట్టారు.

డి. క్యాథరీన్ హామ్లిన్ : ఆస్ట్రేలియా వైద్యురాలు. ఇథియోపియా దేశంలో వేలమంది మహిళలకు ఫిస్టులా వ్యాధికి చికిత్సచేసి మూత్రాన్ని నియంత్రించలేని సమస్యనుంచి విముక్తిచేసి కొత్తజీవితాన్ని అందించారు.

☆ ప్రపంచంలో ఆర్థికమాంద్యంలోను చైనాలో బిలియనీర్ల సంఖ్య 101 నుంచి 130కు చేరుకుందని హరన్ నివేదిక 2009 వెల్లడించింది.



☆ హైదరాబాద్‌లో నిర్మించిన ఆరోగ్యశ్రీ ట్రస్టు నూతన భవనానికి దివంగత ముఖ్యమంత్రి వై.ఎన్.రాజశేఖరరెడ్డి పేరు పెట్టేందుకు అనుమతినస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

☆ జి-20 సమావేశాల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు భారత్ రూ.19500 కోట్లు రుణాన్ని మంజూరు చేసిన ప్రపంచబ్యాంకు భారత్‌తో రుణ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

☆ నీటిశుద్ధి టెక్నాలజీలో సంచలనం సృష్టిస్తున్న హైదరాబాద్‌కు చెందిన స్మాట్ అక్వా టెక్నాలజీస్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గ్రీన్‌టెక్

## అక్టోబర్ 15



☆ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్, అర్జెంటినా అధ్యక్షురాలు క్రిష్టినా ఫెర్నాండోడి కిర్చ్‌నర్‌ల మధ్య వివిధ రంగాలకు సంబంధించి 9 ఒప్పందాలు కుదిరాయి. ఇప్పటి వరకు ఆరుదేశాలతో (అమెరికా, ఫ్రాన్స్, రష్యా, ఖజికిస్థాన్, నమీబియా, మంగోలియా) పౌర అణు ఒప్పందాలు కుదిరాయి.

☆ ప్రపంచంలోనే తొలిసారిగా భారత్‌లో బీటీ వంకాయ ఉత్పత్తికి జీవ సాంకేతిక పరిజ్ఞాన నియంత్రణ మండలి జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రూవల్ కమిటీ (జీఈఎస్‌ఈ) పన్యుమార్పిడి వంకాయ పర్యావరణ ప్రయోగాత్మక ఉత్పత్తికి అంగీకారం తెలిపింది.

☆ రాష్ట్ర నిఘా విభాగానికి మహేందర్‌రెడ్డిని ఇన్‌ఛార్జిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

☆ ఉపగ్రహ ప్రయోగాలకు సంబంధించి యూరోపియన్ అంతరిక్ష సంస్థ ఏరియేన్‌స్పేస్‌తో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో అమెరికా, యూరప్ దేశాలకు చెందిన తేలిక పాటి ఉపగ్రహాలను రోదసిలోకి ప్రయోగించే కాంట్రాక్టులను ఏరియెన్ స్పేస్ ఇస్రోకు అందిస్తుందని ఇస్రో చైర్మన్ మాధవన్ నాయర్ తెలిపారు.

☆ దేశంలోని 40%మంది బాలలు ఇప్పటికీ తక్కువ బరువు సమస్యను ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారని అంతర్జాతీయ ఆహార విధాన ప్రయోగ సంస్థ (ఐఎఫ్‌పీఆర్ఐ) విడుదల చేసిన ప్రపంచ ఆరోగ్య సూచీలో పేర్కొంది.

☆ జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) క్రికెట్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా సందీప్ పాటిల్ పదవిని చేపట్టనున్నారు.

## అక్టోబర్ 16

☆ విశాఖపట్నం జిల్లా ఎండాడలో రాష్ట్ర వాణిజ్య సంస్థ కార్యాలయం కోసం 92 సెంట్లు కేటాయించారు.

☆ రాజస్థాన్ మాజీ మంత్రి కమల బెనీవాల్ త్రిపుర గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఈమె తొలి మహిళా గవర్నర్ కావడం విశేషం.



☆ కొరియా ప్రభుత్వం బాలీవుడ్ బాద్‌షా షారక్ ఖాన్‌కు తైక్వాండ్ గౌరవ బ్లాక్‌బెల్ట్‌ను ప్రదానం చేసింది. భారత్‌లో కొరియా గౌరవ అంబాసిడర్‌గా షారుక్‌ఖాన్ వ్యవహరిస్తున్నారు.

☆ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో గుర్తింపు పొందిన విలేకరులకు, వారి కుటుంబ సభ్యులకు వర్తించేలా సమగ్ర ఆరోగ్య బీమా పథకాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

☆ దేశ రాజధాని యాచకరహిత నగరంగా మారబోతోంది. వచ్చే ఏడాది ఢిల్లీలో నిర్వహించనున్న కామన్వెల్త్ క్రీడల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. భిక్షాటనకు పాల్పడేవారిని గుర్తించి వారిపై విచారణ జరిపేందుకు వీలుగా ఓ కంట్రోల్‌రూం, ఆరు సంచార బృందాలను ఏర్పాటు చేశారు.

☆ మెట్ట ప్రాంతాల్లోని సన్నకారు రైతులు అధిక దిగుబడి సాధించేందుకు వీలుగా జొన్న, మొక్కజొన్న విత్తనాలను అభివృద్ధి చేసే హోప్ ప్రాజెక్టును ఇక్రిశాట్ చేపట్టింది. దక్షిణాసియా, ఆఫ్రికాలోని సహారా ప్రాంత ప్రజలకు ఆహార భద్రత కల్పించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. దీనికి కావలసిన సహాయాన్ని బిల్, మెలిందా గేట్స్ ఫౌండేషన్ అందించనుంది.



☆ కేంద్రీయ విద్యాలయాల్లో చదువుకుంటున్న వికలాంగ విద్యార్థులకు ఈ నెలనుంచి పూర్తి ఫీజు రాయితీని ప్రభుత్వం కల్పించింది. కేంద్ర మంత్రి కపిల్‌సిబాల్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

☆ పాకిస్థాన్‌కు వచ్చే ఐదేళ్లలో రూ.35వేల కోట్ల మేర సాయం అందించడానికి ఉద్దేశించిన కెర్రీలూగర్ బిల్లుపై అమెరికా అధ్యక్షుడు ఒబామా సంతకం చేశారు.

☆ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్)కు విశేష సేవలందించినందుకుగాను సంస్థ చైర్మన్ ఎస్.కె.రూంగ్టాకు ప్రతిష్ఠాత్మక స్కోప్ పురస్కారాన్ని ప్రధాని చేతుల మీదుగా అందుకున్నారు.



☆ విస్తరిస్తున్న స్వేచ్ఛా వాణిజ్య వాతావరణంలో దేశీయంగా, అంతర్జాతీయంగా పెరిగిన పోటీని ఎదుర్కొనడానికి ప్రభుత్వరంగ సంస్థలు (పీ ఎస్‌యూ) సిద్ధంగా ఉండాలని ప్రధాని మన్మోహన్ సింగ్ పిలుపునిచ్చారు స్కోప్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ రెండో స్థానాన్ని సాధించిందని తెలిపారు.

☆ నకిలీనోట్లను అరికట్టేందుకు ఆర్‌బిఐ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీలను నియమిస్తోంది. రాష్ట్ర స్థాయి కమిటీతో పాటు 9 జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు.

☆ మావోయిస్టు కీలక నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు కోబాడ్ గాంధీని 14 రోజులపాటు జ్యుడిషియల్ కస్టడీకి పంపుతూ స్థానిక చీఫ్ మెట్రో